తరంగాలు
జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
8 ఏప్రిల్ 2025
సంపుటి : 283
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణం
- ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
- అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఏప్రిల్ 7 తరంగాలు

భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని -మిగతా 2 లో



## గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంపు

- మరోమారు వాతలు పెట్టిన కేంద్రం
- పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 తరంగాలు

పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై -మిగతా 2 లో




## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

- మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె
- టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 7 తరంగాలు

ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే -మిగతా 2 లో

## బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కగూటి పక్షులే

తెలంగాణ కు రూపాయి సాయం కూడా చేయని బీజేపీ



- లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం
- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్ ఏప్రిల్ 7 తరంగాలు

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష -మిగతా 2 లో



స్టాక్ మార్కెట్ పెట్టుబడులు

## అనుకూలం కావు

మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యలు

పాట్నా ఏప్రిల్ 7 తరంగాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో -మిగతా 2 లో



## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

- ఫ్యూచర్ సిటీ, స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్ 7 తరంగాలు

ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ -మిగతా 2 లో



## హెచ్‌సీయూ భూముల పై విచారణ వాయిదా

- 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలి

హైదరాబాద్, ఏప్రిల్ 7 తరంగాలు

హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ -మిగతా 2 లో

## సీఎం రేవంత్ తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ



2 లో

## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహారణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సీఎం భట్టి
- టీచర్స్ అసోసియేషన్ సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

హైదరాబాద్ ఏప్రిల్ 7 తరంగాలు

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. -మిగతా 2 లో





## మద్యం అమ్మకాల జోరు

భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

హైదరాబాద్, ఏప్రిల్ 7 తరంగాలు

తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో -మిగతా 2 లో

ఎడిటర్ : రత్నం వారాధాజా · జాతీయ దిన పత్రిక · RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper · ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

# గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంపు

(మొదటి తరువాయి)

ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈఉర, ఐఈఉర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కగూటి పక్షులే

(మొదటి తరువాయి)

ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిండని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్పున్నారు.

## హెచ్‌సీయూ భూముల పై విచారణ వాయిదా

(మొదటి తరువాయి)

జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

(మొదటి తరువాయి)

నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు.

## సీఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 7 తరంగాలు

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రుల బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

(మొదటి తరువాయి)

నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

(మొదటి తరువాయి)

నెరవేర్చాలని డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు-జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

(మొదటి తరువాయి)

అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరు ఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు- పడిపోయింది.

## మద్యం అమ్మకాల జోరు

(మొదటి తరువాయి)

శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు-సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 7,తరంగాలు:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి డిఆర్డిఓ కౌసల్య దేవి,జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి,హౌసింగ్ పిడి గణపతిలు ప్రజల నుండి పలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజావాణిలో వివిధ శాఖల వారీగా స్వీకరించిన దరఖాస్తులు 93 కాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ సమస్యలపై 41 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 52 దరకాస్తులు స్వీకరించారు.ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ నుండి జిల్లాకు వచ్చిన వినతులు సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని , లేని పక్షంలో సంబంధిత దరకాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వారం వారం నిర్వహించే ప్రజావాణి లో ప్రజలు వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రీవెన్స్ లాగిన్ లో ఎక్కువ మొత్తం పెండింగ్ లో ఉన్న శాఖ అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు .వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.వేసవి తాగునీటి సమస్యలు ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటూ, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీటి ఎద్దడి ఏర్పడితే ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలని, ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచి నీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి కాలంలో తీవ్రంగా ఎండ ప్రభావం ఉన్నందున ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆదేశించారు. జిల్లాలో పొలాలకు సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి పుస్తె మెట్టల బహూకరణ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** సేవా రంగంలో ముందుండే ఆర్యవైశ్యులు జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు వేమిశెట్టి చంద్రయ్య దంపతులు పేద ఆర్యవైశ్య కుటుంబం పై దాతృత్వం చూపారు వివరాల్లోకి వెళితే నరసింహుల పేట మండలం రామన్నగూడెం చెందిన ప్రతాపని రమేష్ దంపతుల కుమార్తె వివాహం మరికొద్ది రోజుల్లో నిర్వహిస్తుండగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా వివాహ మహోత్సవానికి కనీస ఖర్చులు లేక కొట్టుమిట్టాడుతున్న సమయంలో జిల్లా కేంద్రానికి చెందిన వేమిశెట్టి చంద్రయ్యకు మహబూబాబాద్ ఆర్యవైశ్య సంఘం ద్వారా విషయాన్ని తెలియపరచగా వెంటనే సానుకూలంగా స్పందించి బంగారు పూస్తే మెట్టెలు (విలువ 30,000) వివాహానికి సంబంధించిన నూతన పట్టు వస్త్రాలు అందించి ధాత్రుత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం మానుకోటలోని తన గృహంలో ఆర్యవైశ్య సంఘ బాధ్యులు నాళ్ల లక్ష్మీనరసింహారావు, బోనగిరి గిరిదర్ గుప్తా, జంగాల సదాశివుడు, మాశెట్టి రవికుమార్, గుంటూరు మురళి, కొత్త సోమన్న పాల్గొనగా తమ కుటుంబం పై కరుణాకటాక్షాలు చూపించిన వేమిశెట్టి చంద్రయ్యకు ప్రతాపని రమేష్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## చెల్పూర్ ఫీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గణపురం ఏప్రిల్ 07 తరంగాలు:** మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ తెలిపారు.11కేవీ చెల్పూర్ ఏజీయల్ టౌన్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఉదయం 08:30 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**వైద్యాధికారి డాక్టర్ సరోజ**




**చెన్నారావుపేట,ఏప్రిల్7, (తరంగాలు):** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ( వరల్డ్ పాపులటీన్ డే ) పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండటం వలన వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని అన్నారు.ప్రజలు ఆరోగ్యంగా జీవించటానికి మన శరీరం పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు పౌష్టిక ఆహార తీసుకోవాలని సూచించారు.క్రమం తప్పకుండా ఉదయం నడవటం,శారీరక కసరత్తులు చేయటం ద్వారా శరీరం దృఢంగా తయారు కావడం తోపాటు వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేరు, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, కీర్యా, సువార్త, వైద్య సిబ్బంది సురేందర్, సరియ పాల్గొన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు గా గాడిపెల్లి చరణ్ గౌడ్



TELANGANA PRADESH YOUTH CONGRESS

Cell: 9177918893 E-mail: nayak9177@gmail.com

AZMEERA SURESH NAYAK
President Mahabubabad District

Dear GADIPELLY CHARAN KUMAR,

With the Approval of the State Presidents and National Secretaries.

I am happy to inform you that you have been appointed as MAHABUBABAD YOUTH CONGRESS TOWN PRESIDENT of Mahabubabad Assembly, Mahabubabad District.

I hope that you would continue to survive for further to strive for further strengthening of Youth Congress under the most dynamic leadershipof our beloved Shri Rahul Gandhi Ji, MP & Krishna Allivaru Ji, AICC Joint Secretary & In charge Indian Youth Congress Uday Bhanuchib Ji IYC President & Surabhi Diwedi Ji and Khalid Ji IYC Secretary, Telangana Incharges, Telangana IYC Presidents Shivacharan Reddy, Azmeera Suresh Nayak, IYC Mahabubabad District President.

A. SURESH NAYAK
President DYC Mahabubabad.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా నియమితులైన గాడిపెల్లి చరణ్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు అలుపెరుగని కార్యకర్తగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధిత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన వారిలో చరణ్ ఒక్కరు.గత ఏడాది జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల గెలుపులో కృషి చేసి పార్టీ గుర్తింపు పొందారు.ఈ మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి. మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. గాడిపెల్లి చరణ్ మాట్లాడుతూ,ఈ అవకాశాన్ని కల్పించిన డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమ మురళి నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,అసెంబ్లీ ప్రెసిడెంట్ గార్లపాటి సాయి తేజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నన్ను గుర్తించి ఈ అవకాశాన్ని నాకు కల్పించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.



యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా గాడి పెల్లి చరణ్ గౌడ్

# చెన్నారావుపేట రెండవ అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు కంటి పరీక్షలు

**చెన్నారావుపేట ఏప్రిల్ 7 (తరంగాలు)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్ దేవమ్మ ఆధ్వర్యంలో సోమవారం రోజున నర్సంపేటకు సంబంధించి ఆర్ బిఎస్ కె, టీం-ఏ, పిఎం ఓఓ, వి. రాంచందర్ తో కలిసి పిల్లలకు కంటి సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.భవిత మరియు డా. స్వర్ణలత పిల్లల ఎదుగుదల లోపం కు సంబంధించి ప్రశ్నలు అడిగి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.పోషకాహారలోపం, జన్యుపరమైన కారణాల వల్ల పిల్లలకు ఆహారం తినిపించాలని తల్లిదండ్రులు సెల్ ఫోన్లు ఇస్తుండటంతో ఆరేళ్లలోపు చిన్నారులకు దృష్టిలోపం ఇతర కంటి సమస్యలు వచ్చే



అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా దూరంగా ఉంచాలిఅనితెలిపారు.తల్లిదండ్రులు. దగ్గరుండి పిల్లలకు కంటి పరీక్షలు చేయించాలి. సమస్యలను ఇప్పుడే గుర్తిస్తే భవిష్యత్తులో ఇబ్బంది ఉండదు. కంటి చూపు మందగిస్తే బోర్డుపై అక్షరాలు కనిపించక చదువులో వెనుకబడతారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్మిత, ఏఎన్ఎం జులేఖ, అంగన్వాడి టీచర్ దేవమ్మ, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు.

ఎమ్మెల్యే ఆదేశాలతో కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు



**చెన్నారావుపేట ఏప్రిల్ 7 (తరంగాలు):** ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. చెన్నారావుపేట మండలం ఏళ్ళయా గూడెం మాధవనగర్ నెంబర్ 2వ కాలనీ లో గత 3 రోజులుగా విద్యుత్ సౌకర్యం లేక నీటి సరఫరా లేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని స్థానిక మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య ఎమ్మెల్యే దృష్టి కి ఫోన్ ద్వారా వివరించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో సంబంధిత శాఖ అధికారులు కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ని తీసుకు వచ్చి విద్యుత్ సరఫరా అందించి నీటి సదుపాయం కల్పించారు.వెంటనే స్పందించి నీటి సౌకర్యాన్ని కల్పించిన శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి స్థానికులు కృతజ్ఞతలు, ప్రత్యేధన్యవాదాలు తెలిపారు.అలాగే ట్రాన్స్ఫార్మర్స్ బిగించడంలో సహకరించిన డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు మంచాల బలరాజ్, ఉపాధ్యక్షుడు దాసరి సాంబయ్,గాదె వెంకటేశ్వర్లు, మగ్గిడి సాంబయ్య, సంపత్, నర్సయ్య, రామక్రిష్ణ,ఏఈ,డీఈ, లైన్ మెన్, హెల్పేర్స్ కు కారొబార్ ప్రభాకర్ లకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్యగౌడ్





**-యువత పట్ల సమ్మి గౌడ్ సహాయ సహకారాలు ఆదర్శనీయం-డివైఎఫ్ఐ యువజన సంఘం**

**కేసముద్రం,ఏప్రిల్ 07,(తరంగాలు)** కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో సోమవారం డి వై ఎఫ్ ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని పలికారు. అంతేకాదు క్రీడలతోనే ఉజ్వలమైన భవిష్యత్ ను పొందుతారని అన్నారు క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండడమే కాకుండా మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని అన్నారు.అదేవిధంగా డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి యువత చెడు దారి పట్టుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా చేస్తున్న మీ కార్యక్రమాలకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మాకు భరోసా కల్పించి మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ10,016 లను అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా డి ఈ విజయ్ రూ 5,015 రూపాయలను అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్,కొండేటి కళాధర్, గొడిషాల వెంకన్న,రాచర్ల రాములు,గొర్రె వెంకన్న గౌడ్,కాలేరు వెంకన్న, కందుకూరి దాస్,తీగల సునీత,మేన్పు పద్మ, వల్లాల రాజేందర్, వల్లాల శ్రవణ్,అనిల్, శాల్వా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు-జై భీం-జై సంవిధాన్ కార్యక్రమం






**-ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం, ములకలపల్లి గ్రామంలో జై బాపు-జైభీం-జై సంవిధాన్ అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించానున్నారు.ఈ మేరకు డోర్నకల్ మండలం, ములకలపల్లి గ్రామంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం. నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు .గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు.కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.అధికారం వచ్చిందని ఇంట్లో ఎవరు ఉండకుండా ప్రజల్లో ఉండాలన్నారు.ఎవరో చిల్లర గాళ్ళు చేయని తప్పులను తప్పులుగా చూపిస్తూ వారి పింక్ మీడియా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు దానిని మన నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని నిజమేంటో తెలుపలన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జగదీష్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్,నాయకులు అంగోత్ వెంకన్న నాయక్, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల వీల్ చైర్స్ పంపిణీ చేసిన గంట సంజీవరెడ్డి

**-వికలాంగులకు ఉచిత వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ధన్నసరి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు**

**-వికలాంగుల కోసం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుంది...**



**కేసముద్రం, ఏప్రిల్ 07, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీపీఎస్ ప్రైమరీ పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ - సాహిత విద్య అలీమ్ కో ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత వీల్ చైర్స్ పంపిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులకు 4 వీల్ చైర్స్, 2 రో లోటర్స్, 2 కాలి పర్స్, 2 ఇయర్ మిషిన్స్ అందజేసిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ధన్నసరి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి ,ఎంఈఓ కాలేరు యాదగిరి ,ఇనుగుర్తి ఎంఈఓ రూప దేవి , ఐఆర్పి వెంకట రమణ,ఉపేందర్, ఎంఐఎస్ ఖాదర్, సీఈవో బిక్షపతి, మెస్సెంజర్ బిక్షపతి,కపిల్, ఎంపీపీ హెచ్ఎస్ హెచ్ఎం దేవ్ సింగ్, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార సబ్సిడీ రుణాలు తక్షణమే విడుదల చేయాలి

**కడ్తాల్ మాజీ జెడ్పీటిసి దసరత్ నాయక్.**

**కడ్తాల్. ఏప్రిల్ 07. తరంగాలు ప్రతినిధి** లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు




తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు.గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు.వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

## తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని 2013-14 సరస్వతి విద్యాలయం (తెలుగు మీడియం) బ్యాచ్, సిద్దాపురం గ్రామానికి చెందిన రేపాక మనోహర్ భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబం తీవ్ర దుస్థితిలో పడింది. వారికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో,సోమవారం రోజు 2013-14 సరస్వతి విద్యాలయం (తెలుగు మీడియం) బ్యాచ్ స్నేహితులు మనోహర్ కుటుంబానికి అండగా నిలిచి రూ.13,000/- ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు రాచమల్ల ప్రసాద్, తొండల అనిల్ కుమార్, గడ్డం సతీష్, భోనగిరి సతీష్, ఎలిమినేటి మచ్చగిరి, లోడి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న పెద్ది







**నర్సంపేట/నల్లబెల్లి ఏప్రిల్ 07 తరంగాలు:** నల్లబెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండాల నరసయ్య మరణించగా విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం నరసయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ మాజీ సర్పంచ్ నానబోయిన రాజారామ్ యాదవ్ మాజీ ప్రజా ప్రతినిధులు క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ అధ్యక్షుడు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. హనుమకొండలో ఉన్న శంకర్ నాయక్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అక్కడే రోహిణి హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకుంటున్నారు, ఆయనను పరామర్శించిన సత్యవతి రాథోడ్ శంకర్ నాయక్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. చికిత్స పొందిన తర్వాత తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని సత్యవతి రాథోడ్ కు శంకర్ నాయక్ చెప్పారు. తగినంత విశ్రాంతి తీసుకుని మళ్లీ కార్యక్షేత్రంలోకి రావాలని శంకర్ ను సత్యవతి రాథోడ్ కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సీత మహాలక్ష్మి, మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ వైస్ ప్రెసిడెంట్ గంధము ఉప్పలయ్య,మహబూబాబాద్ నియోజకవర్గ తాజా మాజీ సర్పంచులు బొబ్బ వెంకటరెడ్డి (మాదాపురం), హరి నీలవేణి నాయక్ (బలరాం తండా), రామచంద్రనాయక్,కిషన్ నాయక్ (శితుల తండా), పంజాల సాయిలు (జంగిల్ గొండ) తదితరులు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల సంచుల పంపిణీ






**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో ప్లాస్టిక్ నివారణ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు సోమవారం రోజున ఆత్మకూరు (ఎం) మండలంలో దాదాపుగా 250 మందికి నిత్యవసర సరుకులు వాడుకునే జ్యూట్ సంచులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులు, మహిళలు యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ హరిదీప్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ఆత్మకూరు బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, కదిరె నవీన్, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పంజాల రాజు, కట్టెకోల నర్సింహ, బండ కృష్ణ యాదవ్, కూరెళ్ళ వినయ్, మాద మచ్చగిరి గౌడ్, మాద నరేష్ గౌడ్,మహ్మద్ యూనుస్,ఎలిమినేటి మచ్చగిరి, కొమరాజుల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# కౌలుకు ఇస్తే..దర్జాగా కబ్జా..!!






**-కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి..**
**ఎమ్మార్పీఎస్- ఎల్ హెచ్ పి ఎస్ - ఏ హెచ్ పి ఎస్ (తుడుందెబ్బ) - ఎమ్మెస్ పి (మహాజన సోషలిస్ట్ పార్టీ) ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రం తహసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా.**
**-ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య.. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** సర్వే నంబర్ 153 లో 6 ఎకరాల భూమిని రక్షించాలని, మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన నేతలు.బయ్యారం మండలం, కొత్తపేట శివారు, దుబ్బ గూడెం సమీపంలోని ,కాటమయ్య దేవాలయం సమీపంలో సర్వేనెంబర్ 153 లోని సుమారు 6 ఎకరాల భూమిని, అగ్రవర్ణానికి చెందిన బండి సైదులు,బండి నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా, కౌలు రూపంలో తీసుకొని యజమానికి బెదిరించి భయభ్రాంతులను చేసి ఆ యొక్క భూమిని అక్రమించుకున్నాడు.ఆ భూములను ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని సోమవారం బయ్యారం మండలంలో ఎమ్మార్పీఎస్- ఎల్ హెచ్ పి ఎస్ - ఏ హెచ్ పి ఎస్ (తుడుండెబ్బ)- సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆపీసు ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. .అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్,తుడుండెబ్బ నాయకులు విక్రమ్ లు మాట్లాడుతూ.ఈ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం, 1/ 70 చట్టం, పిసా చట్టం ఉన్న అమలు లో వున్న ఆ చట్టాలను తూట్లు పొడుస్తూ, స్థానిక తాసిల్దార్ కి అనేకసార్లు దరఖాస్తులు సమర్పించిన, స్థానిక తాసిల్దార్ పట్టించుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఐటిడిఏ కోర్టు, ఆర్డిఓ కోర్టు, హైకోర్టు ఈ భూమి గిరిజనులకే చెందుతుంది అని తీర్పు ఇచ్చింది.ఈ తీర్పు వచ్చి 25 సంవత్సరాలు అవుతున్న కూడా స్థానిక తాసిల్దార్ ఆ భూమినీ ఆక్రమించిన అగ్రవర్ణాలకు చెందిన బండి సైదులును బండి నరేష్ లను ఆ భూమి నుండి ఖాళీ చేయించడం లేదు, ఇప్పటికీ 25 సంవత్సరాల అవుతున్న ఎందుకు అగ్రవర్ణాలకు సపోర్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు.మానుకోట జిల్లా అధికారుల్లారా మీరు ప్రజలకు సేవ చేయడానికి వచ్చారా? అగ్రవర్ణాల దగ్గర డబ్బులు సంపాదించుకోవడానికి వచ్చారా? డబ్బులు సంపాదించుకోవడానికి వస్తే అగ్రవర్ణాల ఇంట్లో పని చేయండి ప్రజలు కట్టించిన ఆఫీసులో పని చేయకండి అని హెచ్చరించారు.... 2016లో కోర్టులు తీర్పులిచ్చిన స్థానిక కోర్టును చట్టాలను ధిక్కరిస్తూన్నారు అని, తాసిల్దార్ పట్టించుకోవడం లేదు అని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిల పేరయ్య ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ తెలిపారు. అధికారులు గనుక ఈ భూమిని స్వాధీనం చేసుకోకపోతే,మా సంఘాల ఆధ్వర్యంలో మేమే భూమిని అక్రమించుకొని పేదలందరికీ గుడిసె లేపించి పేదలకు పంచుతామని అన్నారు..ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, స్థానిక తహసిల్దార్ , స్పందించకపోతే మీపై సస్పెండ్ అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి (మహాజన సోషలిస్ట్ పార్టీ)జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంటా శ్రీనివాస్, లంబాడి హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు భద్రు నాయక్, జిల్లా నాయకులు గుగులోతు మంగీలాల్ నాయక్, సోమోజీ నాయక్, చంద్రశేఖర అజాద్ నాయక్, జవహర్లాల్ నాయక్,రమేష్ నాయక్ ,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ ,కున్సోత్ రమేష్ నాయక్, ప్రసాద్ నాయక్,కొప్పుల కిరణ్ కుమార్, రవి ,కందిపాటి బిక్షపతి ,నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్,రామనాధం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి





**-వేసవికాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో త్రాగునీరు సరఫరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.**
**-"రాజీవ్ యువ వికాస పథకం" దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ నమోదు వివరాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలి.**
**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు. గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు.తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు.జిల్లాలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకం లో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు.ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫే ర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**తాళ్ళగూడెంలో నిర్వహించిన బిజెపి నాయకులు**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం తాళ్ల గూడెం గ్రామంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతు భరత్ ముఖ్య అతిథులుగా విచ్చేసి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అహర్నిశలు భారతదేశ అభివృద్ధికి పేదవాళ్లకు కూడు గుడ్డ నీడ ఉండే విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు కసావుల కుమార్ గౌడ్, కుమార్ ,రాంపల్లి అరుణ్ గౌడ్, రేకల కృష్ణ గౌడ్, సుధగాని నందు గౌడ్, మంగలి యాదగిరి, ప్రేమ్, సంతోష్ ,గణేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం








## -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు




**ఆలేరు ఆర్సీ,ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కల శాపురం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాపూజీ, డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం, చిత్రపటాలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు మహనీయుల గురించి, రాజ్యాంగం గురించి,వివరించి వాటి విలువలను తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. తుర్కలశాపురం గ్రామన్ని దత్తాత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రజకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొని రావాలన్నారు. యువకులకోసం యువ వికాసం కోసం పథకం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

# భీమ్ యాత్రను విజయవంతం చేద్దాం
# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## -మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం సోమవారం రోజున మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మన తలరాతలు మార్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు బాపూలే, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల వర్గాల వారిచే రోజువారి అంబేద్కర్ ఐడియాలజీ మహనీయుల చరిత్రలను తెలుసుకోవడం కోసం రావాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 05 నుండి 14వ తేది అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని ఆయన అన్నారు. అదేవిధంగా దేశంలో వస్తున్న మార్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పరం చేస్తున్నటువంటి వాటికి మరియు జనాభా దామాషా ప్రకారం దళితులకు రిజర్వేషన్ల శాతం పెంచాలని వివిధ మన ప్రాంతంలో స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం కోసం 14వ తేదీ హైదరాబాద్ చౌరస్తా నుండి భువనగిరి పురవీధుల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించుకునే భీమ్ యాత్రను రాజ్యాంగ పరిరక్షకులుగా ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జయంతి వరకు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 9 వ వార్డు సింగన్నగూడెం,11 వ వార్డులోని బొమ్మాయిపల్లి దళిత కాలనీలలో గోడ పత్రికను అవిష్కరించి అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె సుదర్శన్, దొనకొండ రాములు, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, బొంతల నర్సింగ్ రావు, నిలి గొండ సంపత్, నిలిగొండ శివ, దొనకొండ నర్సిహ్మా, దాసరి మధు, దాసరి నరసింహ, దాసరి లక్ష్మయ్య, దాసరి స్వామి, చిలువేరు రమేష్, కుర్రం పోచలు,దాసరి జైపాల్,బర్రె ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా సద్ది మూట
# తనిఖీ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

**కేసముద్రం, ఏప్రిల్ 07(తరంగాలు):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ నిర్వహిస్తున్న సద్ది మూట ఐదు రూపాయల భోజనం రైతులకు అందిస్తున్న సద్ది మూట హొటలను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పరిశీలించి రైతులకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేరా అని ఆరా తీశారు భోజనం చాలా బాగుంది రైతులు సద్వినియోగం పరచుకోవాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె. అమర్ లింగేశ్వరరావు, కనకటి రాంబాబు, గండి సాయి తదితరులు పాల్గొన్నారు..




# బిజెపి ఆవిర్భావ దినోత్సవం

## ఆలేరు పట్టణం కొలనుపాక రోడ్ బూత్ నెంబర్ 191లో



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం కొవనుపాక రోడ్ బూత్ నెంబర్191నందు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బూత్ అధ్యక్షుడు వెలగల వెంకటేష్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నంద గణేష్ జిల్లా కౌన్సిల్ మెంబెర్, వడ్డెమాను నరేందర్ పార్టీ ఆవిర్భావ కమిటీ కన్వీనర్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కామిటి కృష్ణ, సీనియర్ నాయకులు గంప మనోహర్, ఫౌండేషన్ డే కోకన్వీనర్ శ్రీ రామోజీ హరికృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు, పరామని స్వామి, సోమిశెట్టి మహేందర్, బిక్షాల లక్ష్మణ్ , పడకంటి సందీప్ ,అంగిడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణంలో పాల్గొన్నా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో సోమవారం రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం ధర్మజాగారణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మరియు బంద్రు శోభరణి ఆలేరు టౌన్ ప్రెసిడెంట్ ఎజాజ్ పాల్గొన్నారు. ధర్మ జాగరణ కమిటీ తరుపున ఐలయ్యని సన్మానిచం జరిగింది.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో రాముల గుట్ట పైన ,అలాగే తుర్కపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యనిర్వాహకులు ప్రసాదం అందజేయగా, ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి, వారి సతీమణి అనితకు శాలువాతో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజాప్రభత్వంలో పూర్తి చేశామన్నారు. దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారని తెలిపారు.



## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణంహాజరైన డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



**కడ్తాల్. ఏప్రిల్ 7. తరంగాలు ప్రతినిధి**
కడ్తాల మండల కేంద్రంలో సోమవారం విశ్వకర్మ చేతివృత్తుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిగా డీసీసీబీ డైరెక్టర్,ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొని ప్రత్యేకంగా పూజలు చేశారు.అనంతరం గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి (వీరప్పయాచార్యులు)( సా.శ.1608– సా.శ.1693) సాంధ్రసింధు వేదమనుపేర ప్రఖ్యాతి గాంచిన కాలజ్ఞానాన్ని బోధించిన మహాయోగి అని కొనియాడారు.ఆత్మజ్ఞాన ప్రబోధకులు,కాళికాంబ సప్తశతి, వీరకాళికాంబ శతకాలద్వారా ప్రపంచానికి తత్వబోధ చేసిన జగద్గురువని ఆయన అన్నారు.వైఎస్ఆర్ జిల్లా లోని కందిమల్లయ్యపల్లెలో చాలాకాలం నివసించి కాలజ్ఞానం రచించి సా.శ.1693లో సజీవ సమాధి నిష్ఠనొందినారనీ గుర్తు చేశారు.శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి వలన ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లయ్యపల్లె తర్వాతి కాలంలో బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి చెందినదని ఆయన అన్నారు.ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది వీరబ్రహ్మేంద్రస్వామివారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పడం జరిగిందని ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారన్నారు.కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి,జరుగుతున్నాయనీ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ చేతివృత్తుల సేవా సంఘం అధ్యక్షుడు లక్ష్మాచారి,మండల బీఆర్ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ,కొండ్రి గాని బోడు తాండ మాజీ ఉపసర్పంచ్ శ్రీను,సంఘం సభ్యులు యాదయ్య చారి, బ్రహ్మయ్య, లింగాచారి, మురళి, శివలింగం, మహేష్,రమేష్, రామకృష్ణ,నాగరాజు,గణేష్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నారాయణ స్వామి సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక.



**కేసముద్రం, ఏప్రిల్ 07, (తరంగాలు)** ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షులుగా షేరు శ్రీనివాస్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఉమ్మగాని ప్రభాకర్, కోశాధికారిగా కొట్టం యాకమూర్తి, ఉపాధ్యక్షులుగా ఆరెందుల మహేశ్వర్, సహాయ కార్యదర్శిగా ఆరిందుల సందీప్ ( భాను ) కార్యవర్గ సభ్యులుగా మల్లం యాకయ్య,గడ్డం వెంకటేష్,అడపా ప్రభాకర్, దొండ శ్రీను,చిరగొని రవీందర్,లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ సర్పంచులు నీలం యాకయ్య, రావుల మల్లేశం, గ్రామస్తులు మధ్యల బిక్షపతి, పూజారి కొమరయ్య, బోసుల యాకయ్య, నిమ్మల వెంకన్న, నీలం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మండల సమాఖ్య కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**-ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళలకు, మండల సమాఖ్య కార్యాలయంలో స్వీట్లు పంపిణి చేసిన ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిలుపులో భాగంగా ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం గ్రామంలోని మహిళా సమాఖ్య సభ్యులకు, మండల సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్య సూత్రాలపై అవగాహణ కల్పించి అనంతరం మిఠాయిలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటాము. 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హేచ్ ఓ) స్థాపించబడిన సందర్భంగా 1950 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచంలోని ప్రజలందరి ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క లక్ష్యాలు: ప్రపంచంలోని ప్రజలందరి ఆరోగ్య స్థాయిని పెంచడం, వ్యాధులను నివారించడం, ఆరోగ్య విద్యను ప్రోత్సహించడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అనేక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తుంది. ముఖ్యంగా పేద దేశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి సహాయపడుతుంది. మనం అందరం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. కనీసం రోజుకి 30 నిమిషాలు వ్యాయామం, మంచి ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటివి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడానికి ఒక అవకాశం. మనకు తలనొప్పి, జ్వరం వంటి చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్ని సంప్రదించాలి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. మన చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఉంచాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు. మన ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కలుషితమైన ఆహారం తినకూడదు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనందరం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. మన ఆరోగ్యం మన కుటుంబానికి మరియు దేశానికి చాలా ముఖ్యం. సోమవారం రోజు మనందరం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క లక్ష్యాలను గుర్తు చేసుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఏపియం కొడపర్తి పక్కీరయ్య, నల్ల చంద్ర స్వామి, యాస మానస,కోరే పావని, మోలుగురి శిరీష, మహేశ్వరీ, మంజుల,పాశం శ్యామల,యం డీ సోని,టి. రోజా,కే. సంతోష,యం సోని,పి. పారిజాత,డి. లక్ష్మీ, వెంకటమ్మ, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల్ని అడ్డం పెట్టుకొని రాజకియం చేస్తున్న అగ్రవర్ణ నాయకులకు, దళిత కార్డు నీ ఉపయోగించుకుని స్థాయి మరిచి విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు హేచ్చరిక.



**రఘునాథపల్లి.ఏప్రిల్,7 (తరంగాలు)** స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారి పై జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అగ్రవర్ణ అహంకారం తో కడియం శ్రీహరి గారిపైన అసత్య ఆరోపణలు చేస్తూ తన వెంట ఉన్న దళితుల్ని ముందు పెట్టి వారితో అడ్డగోలుగా, అసభ్యకర మాటలు మాట్లాడిస్తూ సోషల్ మీడియా వేదికగా నీచ రాజకీయాలు చేస్తు పబ్బం గడపడం కాకుండా, దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిలో పోటీ పడాలని యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ హెచ్చరించారు. 15 సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కేవలం 15 నెలలోనే 800 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చూసి కూడా ఎనమిడి పైసల పని కూడా కాలేదు అని పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడే ధోరణి చూస్తాంటే కేవలం ఇవి అన్ని అసత్య ఆరోపణలు అని ప్రజలకు అర్థం అవుతుంది అని,అభివృద్ధిలో పోటీ పడలేక, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లాలని, ఏదో ఒక విధంగా జనాలలో ఉండాలని కడియం శ్రీహరి సార్ గారు పార్టీ మారిన విషయాన్ని ఏకైక ఎజెండాగా పెట్టుకుని కొంతమంది రౌడీషీటర్లతో, తమ అనుచరులతో నీచపు మాటలతో ప్రజలను మోసం చేసే విధంగా ఉన్న వారి పనితీరును మార్చుకోకపోతే యువజన కాంగ్రెస్ సైనికులు తగిన బుద్ధి చెప్తారని టిఆర్ఎస్ నాయకులను హేచ్చరించారు.దళిత జాతి లొ పుట్టి, సామాజిక సేవలు రాజకీయాలలొ రానిస్తున్న నాయకులు ఎవరైనా అగ్రవర్ణ నాయకుల ఆదేశాలతో తమ తమ స్థాయి మరిచి, రాజకీయ సంస్కృతిని నీ మారుస్తూ, మమం ఏది మాట్లాడిన చెల్లుబాటు అవుతుంది అని కొందరు దళిత జాతికే మచ్చ తెచ్చే ధోరిని మార్చుకోవాలని, మన కష్టం మన శ్రమ మన జాతి అభివృద్ధి కి దొహద పడాలి తప్ప, ఇంకొకరి కాళ్ళ దగ్గర మన విలువలు తాకట్టు పెద్దవొద్దని ఒక దళిత నాయకుడిగా తాను కోరుకుంటున్నట్టుగా బోనాసి క్రాంతి కుమార్ తెలిపారు.ఈ పత్రిక సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీటకూరు సంపత్, మొగిలి పాక ఉదయ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మునీర్, ప్రధాన కార్యదర్శిలు చీట కోయిల హరీష్, మద్దూరు శ్రీకాంత్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు మంగు రామకృష్ణ, పుల్ల విక్రమ్, నర్రా అశోక్, రాకేష్, శేఖర్ , లింగాల ఘనపూర్ నాయకులు తిప్పరపు ప్రసాద్, శివ, క్రాంతి, లవన్, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రంప్రారంభం





**గుండాలలో ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. రైతులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తుందన్నారు.ఆ తర్వాత వడ్లను పరిశీలించారు. పిఏసిఎస్ చైర్మన్, సంబంధిత అధికారులకు, రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైస్ మిల్ వద్ద, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద, రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని సూచించారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి







**-ప్రతీ ఒక్కరు లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలి**

**-విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి**

**-ఉన్నత చదువులతోనే పై స్థాయి ఉద్యోగాలు సాధించే అవకాశంఉంటుంది**

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, 7ఏప్రిల్, తరంగాలు:** ప్రతీ ఒక్కరు లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని,పై స్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్టు,టీషర్టులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడం ద్వారా మంచిమార్కులు సాధించవచ్చన్నారు. పట్టుదల, ఏకాగ్రతతో చదివి అనుకున్నది సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిర్వేర్ సాయి గౌడ్, చందు రామ్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ స్థానిక నాయకులు నాగపూరి రాంబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, బొడ్డు రంగయ్య, సదా శ్రీనివాస్, పాము మనోహర్, వేల్పుల సుధాకర్, గౌని అఖిల్, నరేష్, దేవేందర్, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 07(తరంగాలు) ఖమ్మం:** రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యాసాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున,దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు.ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ,అభివృద్ధి పనులను పరిశీలించారు.ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం,సౌండ్,ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం,డయాస్ ఏర్పాటు,వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు,గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం,సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా,జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్,పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి,డిఇ మహేష్ బాబు,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## అత్యవసర సేవలకు గుర్తింపుగా కూలర్ బహుకరణ




**నర్సింహులపేట, ఏప్రిల్ 7 (తరంగాలు)** అత్యవసర సేవలకు గుర్తింపుగా నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి 1992-93 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు వంగపెల్లి ప్రసాద్,దివిల మహేందర్ రాజు,సంకపెల్లి సురేష్ రెడ్డి,కాలసాని ప్రభాకర్ రెడ్డి,కొల్లావజ్జుల రామచంద్ర మూర్తి,యదల్ల సురేందర్ రెడ్డి లు మండల 108 అబులెన్స్ సిబ్బందికి వేసవి కాలం దృష్ట్యా కూలర్ ను బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాట్లాడుతూ అడిగిన వెంటనే నాతో కలిసి చదువుకున్న తోటి మిత్రులు స్పందించి కూలర్ ను అందించడం గర్వంగా ఉందన్నారు.ఆ సేవల్లో మా బ్యాచ్ కు చెందిన బండపల్లి రవి ఉండడం అభినందించ విషయమని పేర్కొన్నారు.అత్యవసర సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి 92-93 బ్యాచ్ దాసరోజు అనంతచారి,ఎరనాగి వెంకన్న,మల్లం రాములు,కల్లెడ మధు తదితరులు ఉన్నారు.

## క్వింటాలుకు పదిహేను వందలంట

# రైతుల పేరు వ్యాపారుల జోరు





**కల్వకుర్తి. ఏప్రిల్ 07. తరంగాలు ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోనేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో , తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో రైతుల నుండి వేరుశనగ పంటను కొనుగోలు చేయడానికి అధికారులకు చేతులు తడపాలని అప్పుడే వేరుశనగ కొనుగోలు చేస్తామని లేకుంటే కొనేదే లేదని అధికారులు కరాకండిగా వేరుశనగ రైతన్నలకు చెప్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు.కాగా రైతుల చేతిలో డబ్బు చూస్తే మట్టిని సైతం బస్తాలలో నింపుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే 65% పైనే అవుటన్ ఉన్నట్టుగా పత్రాలకు రాజముద్ర పడుతుందని, రైతు చేతులు ఖాళీ కనిపిస్తే 70% అవుటన్ ఉన్న వేరుశనగకు కూడా 40 శాతం అవుటన్ వస్తుందని, నాణ్యత లేదని పలు కొంటె సాగులు పెడుతూ రైతులు పండించిన వేరుశనగ ను తిరస్కరిస్తున్నట్లు రైతులు ఆవేదనతో ఆరోపిస్తున్నారు. పట్టణ పరిధిలోని వివిధ గ్రామాల వ్యాపారస్తుల నుండి అధికారులు చేతులు తడుపుకొని రైతుల పేర్ల మీద కొనుగోలు చేస్తున్నట్లు కూడా బహిరంగంగానేఆరోపిస్తున్నారు.వేరుశనగ చివరి దశకు చేరుకున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ రైతుల బాగు కోసమా లేదా అధికారుల సంపాదనకా అనే ప్రశ్న వెలువబడుతుంది. అధికారుల నిర్లక్ష్యంతో మూడు ట్రాక్టర్లలో మూడు రోజులుగా వేరుశనగ మార్కెట్ యార్డులోములుగుతుందని పట్టించుకునే నాధుడే లేరని అన్నదాత ఆక్రోషిస్తున్నారు.పాసింగ్ అధికారి మాత్రం ఎవరికీ చిక్కడు దొరకడు అనే చందంగానే ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలవదని ఆయన ఎక్కడ ఉన్న సంగతి కూడా వారి సీఈఓ కే తెలియట్లేదని ఆయన కూడా అనడం విశేషం.ఈ ఆరోపణలపై సింగిల్ విండో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను వివరణ కోరగా అది నిజమేనని మా దృష్టికి కూడా రావడంతో ఏవో కు ఫిర్యాదు చేసినట్లు ఆయనతెలిపారు.ప్రస్తుతం రైతుల నుండి ఎలా సేకరిస్తారని ప్రశ్నించగా వేరే అధికారి వచ్చేవరకు ఎలాంటి కొనుగోలు చేయట్లేదని ఆయన అన్నారు.వేరుశనగ కొనుగోలు మా ప్రమేయం ఏమీ ఉండదని అధికారి నిబంధనలను పాటించి అన్ని పత్రాలు సరిచూసి మాకు ఇస్తేనే మేము గోదాములో భద్రపరిచే వరకే మా బాధ్యత అని తెలిపారు. కాగా వారి కార్యాలయం ముందు వేరుశనగను తూకం చేస్తుండడంతో మీకు సంబంధం లేదన్నారని ఎలా తూకం చేస్తున్నారని ప్రశ్నించగా అధికారికంగా పాసింగ్ చేశారని సమాధానం ఇవ్వడంతో పాసింగ్ చేసే అధికారి కనబడటం లేదని మీరే చెప్పారు కదా అని ప్రశ్నించగా మధ్యాహ్నం నుంచి కనపడటం లేదని ఈ వాహనంలో ఉన్న వేరుశనగ మాత్రం పాసింగ్ చేసి వెళ్లారని అదే విషయం మీకు తెలిపామని మాట మార్చడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సింగిల్ విండో కార్యాలయం ముందు వెంకటాపూర్ గ్రామానికి చెందిన డైరెక్టర్ వి ప్రత్యేకంగా తూకం వేయడం వెనక మతలబు ఎంటో తెలియాల్సి ఉంది.పాసింగ్ అధికారికి చరవాణి ద్వారా సంప్రదించగా రెండు గంటల క్రితమే ఆయనను వేరే కార్యాలయానికి బదిలీ చేశారని చెప్పడం కొసమెరుపు.

## పగిలిన మంచినీటి పైప్ లైన్

**బస్టాండు రోడ్డులో వృధాగా పోతున్న మంచినీరు**

**పట్టించుకోని మిషన్ భగీరథ, పంచాయితీ అధికారులు**





**గణపురం, ఏప్రిల్ 07 తరంగాలు:** బస్టాండ్ లోకి వెళ్లే సిసి రోడ్డు క్రింద భాగంలో పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నా మిషన్ భగీరథ అధికారులు గానీ పంచాయతీ సిబ్బంది గానీ పట్టించుకోవడం లేదు. దీంతో గణపురం ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు బురదమయమవుతుంది. గత కొన్ని నెలలుగా మంచినీటి పైప్ లైన్ పగిలి బస్టాండ్ లోపలికి వెళ్లే సిసి రోడ్డు పై నుండి నీరు ప్రవహిస్తూ పరిసరాలు మొత్తం బురదమయ మవుతున్నాయి. దీంతో పరిసరాల్లో ఉన్న దుకాణ సముదాయాలు ముందు నీరు నిలిచి వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు వృధాగా పోవడమే కాకుండా నిరంతరం ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకల వల్ల సీసీ రోడ్డు పూర్తిగా పగిలి కృంగిపోయింది. పైప్ లైన్ పగిలి నెలలు గడుస్తున్నా మిషన్ భగీరథ అధికారులు కానీ స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. బస్టాండ్ రోడ్డు పూర్తిగా బురదమయమై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి కదలిక లేదు బస్టాండ్ కు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉన్నా అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో దుకాణ సముదాయాల యజమానులు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గణపురం గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## వైభవోపేతంగా పట్టాభి సీతారాముల గ్రామోత్సవం



**గణపురం, ఏప్రిల్ 07 తరంగాలు:** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారి గ్రామోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కళ్యాణ మహోత్సవం పూర్తి కావడంతో సోమవారం సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం ప్రారంభమైంది. ఆలయ కమిటీ, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో పురవీధుల గుండా స్వామి వారి ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి స్వాగతం పలికి మంగళహారతులతో పూజలు నిర్వహించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



**పరకాల ఏప్రిల్ 7 తరంగాలు** ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంత చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు కోరారు.సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందన్నారు.ప్రజలుకూడ కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని గ్రహించారు.ప్రజలకు భయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు నిర్వహించలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు.రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.ఆ సభను ఉద్దేశించే నేడు పరకాల పట్టణ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.వార్డుల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీ నాయకులు కొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు.రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని అన్నారు.ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదన్నారు. మీకు అండగా నేనుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ చైర్మన్లు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు



**శాయంపేట ఏప్రిల్ 7:** తల్లి జ్ఞాపకార్ధంగా పేదల దహార్తి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కుమారులు వివరాల్లోకి వెళితే శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి విజయలక్ష్మి అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో కృంగి పోయిన ఆ కుటుంబం తల్లి జ్ఞాపకాలు, మధురస్మృతులు మర్చిపోలేని చిట్టి రెడ్డి విజయ్, అజయ్ ఇద్దరు కుమారులు గ్రామంలో తన తల్లి పేరున సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆటో వాలకి,కూలీలకు,ప్రయాణికులు, పేదల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు ప్రతిరోజు 200 నుండి 400 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశారు అనంతరం విజయలక్ష్మి కుమారుడు చిట్టి రెడ్డి విజయ్, అజయ్ మాట్లాడుతూ మా తల్లి పేరు నా సేవా కార్యక్రమం చలివేంద్రంతో ఆగేది కాదు అని పేదల పిల్లల చదువు,గ్రామ అభివృద్ధి లో,చిన్నపిల్లల ఆపరేషన్ల విషయంలో ఎప్పుడు నేను ముందుంటానని అన్నారు నేను పుట్టిన ఊరు నా కన్నతల్లి తో సమానం అని నా ఊరు రుణం తీర్చుకోవడంలో తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గజ్జి ఐలయ్య,చిట్టి రెడ్డి జంగారెడ్డి,చల్లరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, గుర్రం రమేష్, జలంధర్ రెడ్డి, ఉమ్మడి రమేష్, భద్రయ్య నాలుక వెంకటేష్, సురేందర్, అంకెశ్వర మొగిలి, బోయిన అశోక్ బోయిన ఓదెలు బోయిని పైడి, బగ్గి పైడి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి**
**-లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 07(తరంగాలు) ఖమ్మం :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి,ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు,సాధారణ ప్రాథమిక వైద్యసేవలు,గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు,ల్యాబ్,ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. .ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని,మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని,పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం,సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు.ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని,ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు.ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి,ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు.సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని,ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని,ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు.మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి,ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, వేంసూరు మండల తహసీల్దార్ గంటా ప్రతాప్,వైద్యాధికారులు డా.కిరణ్ కుమార్, పూలమ్మ, సుగుణదేవి,వాసు,నిర్మల కుమారి, కృష్ణవేణి, శ్రీను సంబంధిత అధికారులు,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి**
**-సత్తుపల్లి,లంక సాగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 07(తరంగాలు) ఖమ్మం :** రైతులకు ఎలాంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఇబ్బందులు కలుగకుండా పంటకు లాభాలు పెంచడమే లక్ష్యంగా యంత్రాంగం సమన్వయంతో ముందస్తు కార్యచరణ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్,పెనుబల్లి మండలంలో పర్యటించారు.పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామంలోని లంకాసాగర్ చిన్న తరహా ప్రాజెక్ట్ ను రైతులు,అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై కలెక్టర్,బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పర్యవేక్షించారు.రైతులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వాస్తవ పరిస్థితులను,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్ట్ కట్టిన తర్వాత ఇంతవరకు సిల్ట్ తొలగించలేదని సిల్ట్ తొలగిస్తే వాటర్ స్టోరేజ్ పెరుగుతుందని రైతులు కలెక్టర్ కు వివరించారు.లంకాసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తనకు పంపాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు పంట మార్పిడి పద్ధతిని అలవార్చుకోవాలని లాభాలు వచ్చే పంటలపై దష్టి సారించాలన్నారు.లంకాసాగర్ ప్రాజెక్ట్ వద్ద టూరిజం అభివృద్ధి కి సాధ్యాసాధ్యాలు అంచనా వేస్తామని తెలిపారు.వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని,రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు.ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని,పంటల మార్పిడి పై అవసరమైన సహాయ,సహకారాలు,జిల్లా అధికారులు అందిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.గతంలో సంవత్సరానికి ఎకరానికి వరిపై లాభం వచ్చేదని,ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నారని అన్నారు.ఆయిల్ పామ్, కూరగాయలు ,డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు.రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు.ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు.రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు.నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు.ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం,రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు,వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు.నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ,హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు.సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు.రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు.ప్రస్తుతం మనకు యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని,భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం,పంట కోతల సమయం,కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు.సన్న రకం,దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్,తేమ ఏర్పాటు చేశామని తెలిపారు.వేయింగ్ యంత్రాలను,తేమ యంత్రాల పని తీరు ,త్రాగు నీరు,విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కోతుల సమస్యలు ఉన్నాయని రైతులు తెలుపగా, అటవీశాఖ ఆధ్వర్యంలో అడవిలో పండ్ల చెట్ల పెంపకం చేపట్టారని 3 ఏండ్లలో వాటిని అడవిలోకి వాపస్ పంపే ప్రక్రియ చెప్పడతామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్ గౌడ్, తహసీల్దార్ గంటా ప్రతాప్,ఎంపిడిఒ అన్నపూర్ణ, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న రాణా ప్రతాప్

**నర్సంపేట/దుగ్గొండి ఏప్రిల్ 07 తరంగాలు:** దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఊరటి కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మరణిౕంచగా సోమవారం జరిగిన దశదిన కర్మలో బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



# సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపాలి.




**-అనంతరం గ్రామంలో ప్రజలతో కలిసి భోజనం చేసిన...... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.**

**-పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం...సన్న బియ్యం పంపిణీ.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో గార్లపాటి శ్రీనివాస్ - మంగమ్మ ఇంట్లో లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగ పడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామ రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ... ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తమతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జిలుగుల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సునావత్ రాజేష్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ చంటి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, 7 ఏప్రిల్, తరంగాలు:** యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సహకార శాఖ ,ఐకెపి, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 -25 సంవత్సరానికి జిల్లాలో సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.లక్ష 90 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం,30 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.107 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకేపీ ఆధ్వర్యంలో 60 కొనుగోలు కేంద్రాలు, 2 మెప్మా కొనుగోలు కేంద్రాలు, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి,డీసీఎస్ఓ కిష్టయ్య,, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, మెప్మా డి ఎం సి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, 7 ఏప్రిల్, తరంగాలు:** వయో వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం దివ్యాంగుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు బాధ్యతగా తమ తల్లిదండ్రులను పోషించి సంరక్షించాలని అన్నారు. వయో వృద్ధులను గౌరవించే గొప్ప సంస్కృతి మనదని, వారితో గౌరవంగా ఉంటూ ప్రేమతో మసులుకోవాలని సూచించారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, నియమావళి రూల్స్ 2011 అమలు చేయడంతో పాటు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేస్తూ మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అధికారులు వెంటనే విచారించి చర్యలు తీసుకుంటారని తెలిపారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్ధుల సమస్యల వివరాలను సేకరించి,నెలకు ఒకసారి వృద్ధుల కుటుంబాలను సందర్శించి వారికి భరోసా ఇవ్వాల్సిందిగా ఎస్.హెచ్ ఓ లను కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క వయోవృద్ధునికి ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలన్నారు. తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం పై ప్రతి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వయోవృద్ధుల కొరకు జిల్లాలో డే కేర్ సెంటర్, అనాథలైన ఒంటరి వయోవృద్ధుల వృద్ధాశ్రమంను మంజూరు చేయవలసిందిగా సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , ఏసిపి తిరుపతి,డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఎంజీఎం ఆర్ ఎం ఓ శశి కుమార్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి,డీసీ హెచ్.రామ్మూర్తి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్**



**పరకాల,ఏప్రిల్ 07 తరంగాలు:** ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గల ఉద్యోగుల విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, బోజ శ్రీనివాస్ రెడ్డి,అంకేశ్వరపు ఐలయ్య, సాక్షి రాజు. భాస్కర్,పిసిడబ్ల్యూ సిఈఓ పాషా,రమేష్, బాషుమియా, రవీందర్,చొక్కారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము.

**ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** 2025-26 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న “అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము” ద్వారా షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు.యస్.ఎ, యు.కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మహబూబాబాద్ ఎం. నరసింహస్వామి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అందుకు సంబంధించిన అభ్యర్థుల అర్హతలు:- (1) తెలంగాణకు చెందిన ఎస్సీ కులమునకు చెందినవారై ఉండాలి. (2). సంవత్సరము ఆదాయము 5.00 లక్షలకు మించకుండ ఉండాలి. (3). పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ప్రథమ శ్రేణిలో మార్కులు వచ్చి ఉండాలి.(4) TOEFL/IELTS/GRE/GMAT నందు అర్హత కలిగి ఉండాలి. (5). పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలి. (6). విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలి. (7). ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.కావున జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్లో www.telanganaepass.cgg.gov.in లో తేది: 19-05-2025 వ వరకు ధరఖాస్తు చేసుకోగలరని అన్నారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్ కి ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ ఘన నివాళి



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 7(తరంగాలు) ఖమ్మం:** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ పార్థివ దేహాన్ని సందర్శించి,ఖమ్మం నగర టీఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ...ఎర్ర శ్రీకాంత్ శ్రమజీవుల హక్కుల కోసం పోరాడిన అగ్రగామి నేత అని కొనియాడారు.సామాజిక సమానత్వం, కార్మికుల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు.ఆకస్మిక మృతితో ప్రజలకు తీరని లోటు ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొని తమ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,టేకులపల్లి సొసైటీ & ఆంధ్ర బ్యాంక్ చైర్మన్ బి. రెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్,కార్పొరేటర్ మక్బుల్,ఆరెంపుల వీరభద్రం,మాటేటి కిరణ్,ముత్యాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా మడమ తిప్పని పోరాటం.

### ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరుతూ కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు.



**మహేశ్వరం, ఏప్రిల్ 07 తరంగాలు:** మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా అలుపెరగని పోరాటం చేస్తామని మహేశ్వరం మండలం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రం నుండి భారీ సంఖ్యలో వేలాది మంది ప్రజలతో బైక్ ర్యాలీతో కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపకుంటే మహేశ్వరం మండలం మరింత వెనుకబాటు తనానికి గురికాక తప్పదని ఆయన తెలిపారు. 32 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా జేఏసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక్కడి ప్రాంతం నివాసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని ఆయన కోరారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలంటూ గత నెల అనేక పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తూ మంత్రులను, అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వారికి రాతపూర్వకంగా వివరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి ముందుకు సాగడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, ప్రధాన కార్యదర్శి వర్కల యాదగిరి గౌడ్, జేఏసీ నాయకులు కడారి జంగయ్య యాదవ్, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, దత్తు నాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సుదర్శన్ యాదవ్, టి. యాదీష్, కంది రమేష్, బురమోని నరసింహ యాదవ్, సీతారాం నాయక్, ఇంద్రకంటి నరసింహ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు దోమ యాదగిరి రెడ్డి, జగన్ రెడ్డి, ఎడమ మోహన్ రెడ్డి,బంగారు గల్ల లాజర్, సుభాష్, పేయల మహేందర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి



**జగిత్యాల ఏప్రిల్ 07 తరంగాలు:** మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజేల్లి రామ్ దాస్, కోశాధికారీగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికీ ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి ఏప్రిల్ 07 తరంగాలు:** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో రజతోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 27న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిస్తూ, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రేగొండ, గోరికొత్తపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి.

# ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలి





### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

**నల్గొండ ఆర్సి,ఏప్రిల్ 7,తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు .తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్,మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.వయోవృద్ధులు,దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని,స్థానిక శాసనసభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని,ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈకార్యక్రమంలో భాగంగానే మహిళలు,గర్భిణీలు,పిల్లలు,బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు,ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతేకాక టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు.ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఇంచార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు,తదితరులు హాజరయ్యారు.

# డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి రోజు స్కూల్స్ నడిపిన యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలి

### -జగ్జీవన్ రామ్ ను అవమానించిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

### -టీ.పి.టి.యఫ్,దళిత సంఘాల డిమాండ్



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 7(తరంగాలు) ఖమ్మం :** భారతదేశపు తొలి ప్రధాని,దళిత బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి రోజైన ఏప్రిల్ 5వ తారీఖు స్కూల్స్ నడిపిన యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని టీపీటీఎఫ్ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ దళిత సంఘాల నాయకులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాబు జగ్జీవన్ రావు జయంతి రోజైన ఏప్రిల్ 5న సెలవు దినంగా ప్రకటించిన దృష్ట్యా, అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలకు, కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు మంజూరు చేసినది.కానీ ,ఖమ్మం పట్టణానికి చెందిన కొందరు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారుకావాలనే ఉద్దేశపూర్వకంగా,దళిత సామాజిక వర్గమనే కులముద్ర తో జగ్జీవన్ రామ్ పుట్టినరోజుకు సెలవు ఇవ్వకుండా,స్కూల్స్ నడపటం,జగ్జీవన్ రావు నీ,వారి దళిత సామాజిక వర్గమైన మాదిగ కులమును అవమాన పర్చటమేనని,ఈ ఉద్దేశంతోనే సెలవు ఇవ్వకుండా స్కూల్స్ నడిపారనిఅన్నారు. ఇది ఆయనకు,సామాజిక వర్గానికి అవమానకరమని వెంటనే అట్టి యాజమాన్యాలపైన విచారణ చేసి,పోలీస్ కేసు నమోదు చెయ్యాలని,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హార్వెస్ట్ స్కూల్,న్యూ విజన్ స్కూల్,ఇన్ ఫీల్డ్ స్కూల్ ,ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మరికొన్ని ప్రైవేట్ స్కూల్స్ మీద విచారణ చేసి,విద్యా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ 10వ తేదీ కల్లా అట్టి స్కూల్స్ పైన విచారణ చేసి,పోలీస్ కేసులు నమోదు చేయకపోతే,13వ తారీకు డీఈఓ ఆఫీస్ ముందు టి పి టి ఎఫ్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాచేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు టి.డేవిడ్,అక్షయ్ చౌహన్,దళిత సంఘాల నుండి ఎం.గురుమూర్తి,జి. పాపారావు, మాధవ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 తరంగాలు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, మానవ ఆరోగ్య హక్కును కాపాడేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందనీ అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందనీ ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కావున ఈ సంవత్సరం "ఆరోగ్యకర ఆరంభాలుు ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిందనీ తెలుపుతూ ప్రజారోగ్యానికి ములస్థంభం తల్లి బిడ్డల ఆరోగ్యం, తల్లి బిడ్డల ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కుటుంబాల, ప్రభుత్వాల, నైతిక బాధ్యత మాత్రమే కాదు, సమాన, సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు అత్యవసరమన్నారు.అనంతరం జిల్లా వైద్యాధికారులతో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ జిల్లాను అగ్రభాగంలో ఉంచేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి.రాజు, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, శ్రీనివాస్, ఎన్ హెచ్ ఎం డి పీ ఓ నీలోహన, సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.






# బాక్సాఫీస్ రికార్డులు బద్దలే..!

## యశ్ టాక్సిక్‌ను బీట్‌ను చేసిన రాంచరణ్ పెద్ది గ్లింప్స్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది . 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్( హీరోయిన్‌గా నటిస్తోంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు తెరకెక్కిస్తున్నారు. కాగా ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. పెద్ది గ్లింప్స్‌తో రిలీజ్‌కు ముందే రికార్డుల వేట షురూ చేశాడు రాంచరణ్. విడుదలైన 24 గంటల్లోనే పెద్ది గ్లింప్స్ 36.5 మిలియన్లకు పైగా వ్యూస్‌తో టాక్సిక్ గ్లింప్స్ వ్యూస్‌ను అధిగమించి అదిరిపోయే ఫీట్ నమోదు చేసింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో పెద్ది బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలుపెట్టినట్టు ఫిక్సయిపోతున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ఫస్ట్ షాట్ అంటూ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఒకటే పని చేయడానికి.. ఒకే లాగా బతకడానికి ఇంత పెద్ద బతుకెందుకు. ఏదేమైనా ఈ నెల మీద ఉన్నప్పుడే చేసేయాలి. పుడతామా ఏంటి మళ్లీ అని రామ్ చరణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీలో రామ్ చరణ్ గల్లీ క్రికెటర్‌గా కనిపించబోతున్నట్టు గ్లింప్స్ తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ పాన్‌ఇండియా చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్ ఫేం దివ్యేందు శర్మ విలన్‌గా నటిస్తున్నాడు.

# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.

# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# ముంబాయిలో ఓదెల-2 హంగామా

నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్‌లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.



# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**